
## కార్యదర్శుల కల నెరవేరింది..

- అంతర్ జిల్లా డిప్యుటేషన్లకు గ్రీన్ సిగ్నల్!
- జీవో 317 బాధితులకు ఊరట..
- సొంత జిల్లాలకు 223 మంది కార్యదర్శులు
- మంత్రి సీతక్క చొరవతో వెలువడ్డ ఉత్తర్వులు

05



## దుబ్బాకలో అదిరిపోయే ట్విస్ట్..

- బీఆర్ఎస్‌ను వరించిన అదృష్టం!
- లక్కీడ్రాలో గులాబీ అభ్యర్థి విజయం..
- హోరాహోరీ పోరులో ఉత్కంఠ అంతం

సంపుటి :02 | సంచిక :306 | పేజీలు :06 | www.aksharadarbar.com

# అక్షర దర్బార్

Voice of the People

శుక్రవారం 13, ఫిబ్రవరి 2026

వెల ₹5

## కవిత వ్యూహానికి 'సింహం' చెక్..

05




- గెలిచిన గంటల్లోనే ప్లేట్ ఫిరాయింపు!
- మా గెలుపు మాదే.. ఆమెకు క్రెడిట్ లేదు
- ఏఐఎఫ్‌బీ నేత శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

# పరకాలలో సునీల్ నర్సంపేటలోలక్ష్మి!

- భూపాలపల్లిలో తెరపైకి ఇద్దరు ముగ్గురి పేర్లు
- చర్చనీయమైన మున్సిపాలిటీల చైర్మన్ ల ఎన్నిక
- ఫలితాల వెల్లడితో చైర్మన్ పీఠాలపై ప్రధాన పార్టీల గురి

02







పంచాయతీ బాటలోనే పురపోరు రిజల్ట్

ఉమ్మడి జిల్లాలో 7 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిక్యం

# హస్తం హవా

02

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర


**అక్షరదర్బార్ వరంగల్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గులాబీ కోటలు కుప్పకూలాయి. పంచాయతీ సెమీఫైనల్స్‌లో మొదలైన 'హస్తం' హవా.. పురపోరులోనూ ఉవ్వెత్తున ఎగసింది. శుక్రవారం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించి జైత్రయాత్ర కొనసాగించింది. మొత్తం 12 పురపాలికలకు గాను ఏడింటిని ఏకపక్షంగా కైవసం చేసుకుని తన సత్తా చాటింది. మాజీ మంత్రులు, సీనియర్ నేతల నియోజకవర్గాల్లోనూ కారు బోల్తా కొట్టగా.. హస్తం శ్రేణులు విజయోత్సాహంలో మునిగిపోయాయి. కేవలం తొర్రూరులో మాత్రమే బీఆర్ఎస్ గట్టెక్కగా.. జనగామ, మహబూబాబాద్ వంటి కీలక పురపాలికల్లో ఫలితం 'హంగ్' వైపు మొగ్గింది. దీంతో ఇప్పుడు అందరి కళ్లు స్వతంత్ర అభ్యర్థులపైనే ఉన్నాయి. ఈనెల 16న చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు అప్పుడే అభ్యర్థులను క్యాంపులకు తరలించి 'రిసార్ట్' రాజకీయాలకు తెరలేపాయి.

- కొన్ని మున్సిపాలిటీల్లో ఏకపక్ష విజయం
- గులాబీకి దక్కిన తొర్రూరు మున్సిపాలిటీ
- జనగామ, మహబూబాబాద్, వర్ధన్నపేటలో హంగ్ సెగ
- కింగ్ మేకర్లుగా స్వతంత్రులు.. ఉత్కంఠలో చైర్మన్ పీఠం
- కేసముద్రంలో టై.. 16న తేలనున్న అసలు విజేత
- మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పరకాల, భూపాలపల్లిలో బీజేపీకి ఊరట
- గెలిచిన అభ్యర్థులను క్యాంపులకు పంపిన ప్రధాన పార్టీలు

05


## ఉత్కంఠ పోరులో హస్తం గెలుపు



- భూపాలపల్లి లో స్పష్టమైన ఆధిక్యం సాధించిన కాంగ్రెస్
- 30 స్థానాల్లో 16 కైవసం
- బీఆర్ఎస్ హ్యాట్రిక్ మిస్

03

## ఆసిఫాబాద్‌లో హైడ్రామా..



- రెబెల్ అభ్యర్థి కిడ్నాప్!
- బలవంతంగా ఆటోలో తరలింపు..
- వేడెక్కిన మున్సిపల్ రాజకీయం

# హస్తం హవా

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర

- పంచాయతీ బాటలోనే పురపోరు రిజల్ట్స్
- ఉమ్మడి జిల్లాలో 7 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆదిక్యం
- కొన్ని మున్సిపాలిటీల్లో ఏకపక్ష విజయం
- గులాబీకి దక్కిన తొర్రూరు మున్సిపాలిటీ
- జనగామ, మహబూబాబాద్, వర్ధన్నపేటలో హంగ్ సెగ
- కింగ్ మేకర్లుగా స్వతంత్రులు.. ఉత్కంఠలో చైర్మన్ పీఠం
- కేసముద్రంలో టై.. 16న తేలనున్న అసలు విజేత
- మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పరకాల, భూపాలపల్లిలో బీజేపీకి ఊరట
- గెలిచిన అభ్యర్థులను క్యాంపులకు పంపిన ప్రధాన పార్టీలు

**అక్షరదర్బార్ వరంగల్ :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగింది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే మున్సిపల్ ఎన్నికల్లో కూడా హస్తం హవా కనబడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీలపై తమ పార్టీ జెండాను ఎగరవేసింది. గతంలో బీఆర్ఎస్ గెలుచుకున్న మున్సిపాలిటీల్లో పాగా వేసింది. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో 12 మున్సిపాలిటీల్లో ఏడింటిలో మ్యాజిక్ ఫిగర్ దాటి స్పష్టమైన ఆదిత్యాన్ని సాధించింది. స్టేషన్ గణపురం, మరిపెడ, డోర్నకల్, నర్సంపేట, ములుగు, పరకాల, భూపాలపల్లి మున్సిపాలిటీల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. స్టేషన్ గణపురం, నర్సంపేట, ములుగు, డోర్నకల్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఏకపక్షంగా సాగింది. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు గాను 22 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. మరిపెడ, పరకాల, భూపాలపల్లి మున్సిపాలిటీల్లో ఉత్కంఠ పోరులో హస్త పార్టీ విజయతీరాలకు చేరింది. దీంతో ఈ ఏడు మున్సిపాలిటీల్లో చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. ఈనెల 16న చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక జరగనుంది. మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పరకాల, భూపాలపల్లి మున్సిపాలిటీల్లో కమలం పార్టీకి ఊరట లభించింది.

### - నాలుగింటిలో హంగ్

నాలుగు మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి కూడా స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో హంగ్ ఏర్పడింది. జనగామ, వర్ధన్నపేట, మహబూబాబాద్, కేసముద్రం ఈ మున్సిపాలిటీల్లో ఉన్నాయి. వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో బీఆర్ఎస్ ఆరు, కాంగ్రెస్ ఐదు స్థానాల్లో గెలుపొందగా ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. దీంతో ఇక్కడ ఏ పార్టీకి కూడా మున్సిపాలిటీ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి మ్యాజిక్ ఫిగర్ రాలేదు. ఇక కొత్తగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డుల గాను కాంగ్రెస్ ఎనిమిది, బీఆర్ఎస్ ఎనిమిది స్థానాలను గెలుచుకుంది. జనగామ, మహబూబాబాద్ మున్సిపాలిటీలో కూడా ఏ పార్టీకి ఆదిక్యం దక్కలేదు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులు ఉండగా కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 11, సీపీఐ 3, సీపీఎం 3, బీజేపీ 1, స్వతంత్ర అభ్యర్థులు 5 స్థానాల్లో గెలుపొందారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, సిపిఎం ఒకటి, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో గెలిచారు.

### - తొర్రూరులో బీఆర్ఎస్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కేవలం తొర్రూరు మున్సిపాలిటీలో మాత్రమే చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ను దాటి ఆధిక్యతను కనబరిచింది. ఈ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు గాను బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 స్థానాల్లో విజయం సాధించింది. జనగామ, మహబూబాబాద్, కేసముద్రం, వర్ధన్నపేట మున్సిపాలిటీల్లో కూడా కాంగ్రెస్ తో గట్టి ఫైట్ చేసినప్పటికీ బీఆర్ఎస్ కు మ్యాజిక్ ఫిగర్ దాటలేదు. దీంతో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలను ఎలా దక్కించుకోవడంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో ఫోకస్ పెట్టాయి. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలను ఎలాగైనా దక్కించుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు వ్యూహ ప్రతి వ్యూహాలను రచిస్తున్నారు. ఆయా మున్సిపాలిటీ పరిధిలో గెలిచిన తమ పార్టీ అభ్యర్థులను ప్రధాన రాజకీయ పార్టీల నేతలు క్యాంపులకు తరలించారు. దీంతో సర్వత్రా ఉత్కంఠ చోటుచేసుకుంది.



## తంగేడు వనాన్ని పునరుద్ధరించాలి

అక్షర దర్బార్, శాయంపేట:తెలంగాణ రాష్ట్ర పుష్పమైన తంగేడు మొక్కల నాటకం, సంరక్షణకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని తహరాపూర్ గ్రామానికి చెందిన బడుగు సునీల్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు.పర్యావరణ పరిరక్షణ, గ్రామ సౌందర్య వృద్ధి దృష్ట్యా తంగేడు చెట్లను అధిక సంఖ్యలో నర్సరీలో పెంచి, రహదారుల ఇరువైపులా, చెరువు కట్టల వద్ద నాటాలని కోరారు. బతుకమ్మ పండుగలో తంగేడు పూలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ప్రస్తుతం తగ్గిపోతున్న తంగేడు వనాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమం "స్వచ్ఛ గ్రామం – హరిత గ్రామం" లక్ష్య సాధనకు దోహదం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 15వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు

### బిజెపి కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్



అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని 15వ వార్డు ప్రజలకు బీజేపీ కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తనపై విశ్వాసం ఉంచి ఆశీర్వదించిన ఓటర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనను అన్నగా, తమ్మునిగా ఆదరించి గెలిపించిన 15వ వార్డు కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్క రి సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రధాన సమ స్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజల అంచనాలకు తగ్గట్టుగా సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు.

# పరకాలలో సునీల్ నర్సంపేటలో లక్ష్మి!





- భూపాలపల్లిలో తెరపైకి ఇద్దరు ముగ్గురి పేర్లు
- చర్చనీయమైన మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక
- ఫలితాల వెల్లడితో పీఠాలపై కాంగ్రెస్ కసరత్తు

అక్షరదర్బార్, వరంగల్ : ఫలితాలు వెలువడటంతో ప్రధాన రాజకీయ పార్టీల ముఖ్య నేతలు మున్సిపాలిటీ చైర్మన్ పీఠాలపై ఫోకస్ పెట్టారు. మ్యాజిక్ ఫిగర్ దాటి స్పష్టమైన ఆదిక్యతను కనబర్చిన మున్సిపాలిటీల్లో తమ పార్టీ కౌన్సిలర్లకు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కట్టబెట్టేందుకు వ్యూహ రచనలు చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయా మున్సిపాలిటీలో గెలిచిన పార్టీ కౌన్సిలర్లను క్యాంపులకు తరలించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం జరగగా అధికారులు శుక్రవారం ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 మున్సిపాలిటీల్లో ఏడింటిలో కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటి స్పష్టమైన ఆదిత్యతను కనబరిచింది. వీటిలో స్టేషన్ గణపురం, మరిపెడ, డోర్నకల్, నర్సంపేట, ములుగు, పరకాల, భూపాలపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను కాంగ్రెస్ పార్టీ దక్కించుకోనుందనేది తేలిపోయింది. దీంతో సదరు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లలో ఎవరిని వరిస్తాయి అనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవిని పలువురు ఆశిస్తుండడంతో పార్టీ నాయకత్వం నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ చోటుచేసుకుంది.

### - రేసులో ఆశావాహుల పేర్లు

ప్రధానంగా నర్సంపేట పరకాల మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలైనప్పటినుంచే చైర్మన్ పదవికి ఆశావహుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. పరకాల మున్సిపాలిటీలో ఏడో వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన పావుశెట్టి సునీల్ కుమార్ పేరు చైర్మన్ పదవికి వినబడుతుంది. పార్టీ నాయకత్వం దాదాపు ఇక్కడ చైర్మన్ పదవికి ఆయన పేరు ఖరారు చేసినట్లు తెలుస్తుంది. పరకాల మున్సిపాలిటీ చైర్మన్ పదవి అన్ రిజర్వ్డ్ కావటం గమనార్హం. ఇక నర్సంపేట మున్సిపాలిటీలో 25 వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలుపొందిన పెండెం లక్ష్మి రామానంద్ పేరు ఇక్కడ చైర్ పర్సన్ పదవికి వినబడుతుంది. పార్టీ నాయకత్వం దాదాపు చైర్ పర్సన్ పదవికి ఆమె పేరు ఖరారు చేసినట్లు ప్రచారంలో ఉంది. నర్సంపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ పదవి బీసీ మహిళకు రిజర్వు అయింది. ఇక బీసీ జనరల్ కు రిజర్వ్ అయిన భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందనే అంశంపై ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతుంది. శుక్రవారం ఫలితాలు వెలువడిన తర్వాత కాంగ్రెస్ నుంచి గెలుపొందిన అభ్యర్థుల్లో ఇద్దరు ముగ్గురు పేర్లు చైర్మన్ పదవి కోసం తెరపైకి వచ్చాయి. రెండవ వాడు నుంచి గెలుపొందిన బుర్ర కొమురయ్య గౌడ్ తొమ్మిదవ వార్డు నుంచి గెలిచిన అప్పం కిషన్ 19 వ వార్డు నుంచి గెలుపొందిన కురుమళ్ళ శ్రీనివాస్ పేర్లు పేర్లను పార్టీ నాయకత్వం చైర్మన్ పదవి కోసం పరిశీలించే అవకాశం ఉందని చర్చ జరుగుతుంది. ఇక్కడ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నిర్ణయం కీలకం కానుంది. ఈ నేపథ్యంలో ఆయన ఎవరిని చైర్మన్, వైస్ చైర్మన్ పీఠంపై కూర్చోబెడతారనేది హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం కనబరిచిన ఇతర మున్సిపాలిటీలలోనూ చైర్మన్ ల ఎన్నికపై సస్పెన్స్ నెలకొంది. ఈనెల 16న మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక జరగనుంది.

# భూపాలపల్లి పీఠం హస్తగతం

- ఉత్కంఠ పోరులో 'హస్తం' గెలుపు
- స్పష్టమైన ఆధిక్యం సాధించిన కాంగ్రెస్
- 30 స్థానాల్లో 16 కైవసం
- బీఆర్ఎస్ హ్యాట్రిక్ మిస్



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. భూపాలపల్లి మున్సిపాలిటీలో మొత్తము 30 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 16 స్థానాలలో గెలుపొందింది.
బి ఆర్ ఎస్ పార్టీ కేవలం 10 స్థానాలతో సరిపెట్టుకుంది. బిజెపి పార్టీ రెండు స్థానాలలో గెలుపొందగా, కాంగ్రెస్ మిత్రపక్షమైన సిపిఐ, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఒక్కొక్క స్థానంలో గెలుపొందారు. మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లి మున్సిపాలిటీని బి.ఆర్.ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని పలు సర్వేలు పేర్కొన్నప్పటికీ, చివరి సమయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పక్కా ప్రణాళికతో ముందుకు సాగి, పార్టీ శ్రేణులన్నిటిని సమన్వయపరుస్తూ ముందుకు నడిపించి భూపాలపల్లి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడంలో ముఖ్య భూమిక పోషించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య నువ్వా నేనా అన్న తీరులో పోరుసాగింది.

## హ్యాట్రిక్ మిస్

గతంలో వరుసగా రెండుసార్లు భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మూడోసారి ఈ ఎన్నికల్లో కూడా భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవిని దక్కించుకొని హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్ భావించింది. ఉత్కంఠ పోరులో విజయం కాంగ్రెస్ ను వరించటంతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ మిస్ అయింది.

## విజేతల వివరాలు ఇలా

1. బౌతు శోభ (కాంగ్రెస్)
2. బుర్ర కొమురయ్య (కాంగ్రెస్)
3. ఎర్రవెల్లి జగపతి (కాంగ్రెస్)
4. కన్నం యుగదీశ్వర్ (బిజెపి)
5. కట్ల పూర్ణచందర్ (బి ఆర్ ఎస్)
6. ఎరుకల రేణుక గణపతి (బిజెపి)
7. రత్నం సుమాంజలి (బీఆర్ఎస్)
8. బెజ్జల శ్యామల (బీఆర్ఎస్)
9. అప్పం కిషన్ (కాంగ్రెస్)
10. పుల్లూరి మంజుల (కాంగ్రెస్)
11. మోతే రాజు (బీఆర్ఎస్),
12. బొంతల సతీష్ కుమార్ (బీఆర్ఎస్),
13. బడితల వెంకటస్వామి (కాంగ్రెస్),
14. మాకోటి శ్వేత (కాంగ్రెస్),
15. అంబాల శ్రీనివాస్ (కాంగ్రెస్)
16. జ్యోతుల మంజుల (బీఆర్ఎస్),
17. బీర్తి కమల (కాంగ్రెస్)
18. మూత సహదేవ్ (కాంగ్రెస్),
19. కురిమిళ్ళ శ్రీనివాస్ (కాంగ్రెస్)
20. ఇస్లావత్ రాజు నాయక్ (కాంగ్రెస్),
21. ధరావత్ శారద (కాంగ్రెస్),
22. బుర్ర రమాదేవి (బీఆర్ఎస్),
23. బండం రాజేశ్వరి (స్వతంత్ర),
24. వేముల జ్యోతి (సీపీఐ),
25. పొనగంటి మేఘన(కాంగ్రెస్),
26. ఓరుగంటి రాధ(కాంగ్రెస్),
27. వాసాల ఈశ్వరమ్మ (బీఆర్ఎస్),
28. భోగం నరేందర్ (బీఆర్ఎస్),
29. గండ్ర హరీష్ రెడ్డి (బీఆర్ఎస్),
30. బొడ్డు అశోక్ (కాంగ్రెస్)

# కొత్త మున్సిపాలిటీలో ప్రశాంతంగా కౌంటింగ్

### –ములుగు కలెక్టర్ దివాకర టీఎస్




అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి: ములుగు కొత్త మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కట్టుదిట్టంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిచి, బ్యాలెట్ బాక్సులను నిర్దేశిత కౌంటింగ్ హాళ్లకు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో ముందుగా పోస్టల్ బ్యాలెట్‌లను లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్ల కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. కలెక్టర్‌తో పాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు గంగాధర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్‌రావు కౌంటింగ్ హాళ్లను పలుమార్లు సందర్శించి లెక్కింపును పర్యవేక్షించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్‌ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్టలుగా విభజించి, అనంతరం అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



# కాంగ్రెస్ క్యాంపు రాజకీయాలు

అక్షరదర్బార్, పరకాల: మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పరకాల కాంగ్రెస్ పార్టీలో క్యాంపు రాజకీయాలు ప్రారంభమైనట్లు ప్రచారం సాగుతోంది. శుక్రవారం పరకాల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లను స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపుకు తరలించినట్లు సమాచారం. చైర్మన్ ఎన్నికను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్లు ఎవరూ ఇతర పార్టీలకు జారిపోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఫలితాల అనంతరం రాజకీయంగా ఉత్కంఠ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కౌన్సిలర్లను ఒకేచోట ఉంచినట్లు తెలుస్తోంది.ఈనెల 16న జరగనున్న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల వరకు క్యాంపులోనే ఉండి, ఆ రోజు నేరుగా హాజరుకానున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



# శాయంపేటలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్

### –కేవైసీ, సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

అక్షర దర్బార్, శాయంపేట: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ కార్యక్రమాన్ని శాయంపేట మండల కేంద్రంలో మారపెల్లి క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జన్ను మహేందర్ హాజరై, కేవైసీ అప్డేట్, సైబర్ నేరాలపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ జన్ను మహేందర్ మాట్లాడుతూ, ఆర్‌బీఐ ప్రారంభించిన ఫైనాన్షియల్ లిటరసీ వీక్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాల కేవైసీని తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని సూచించారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, చదువుకునే యువత, విద్యార్థులు వీటికి ఎక్కువగా బలవుతున్నారని అన్నారు. అధికంగా స్మార్ట్‌ఫోన్ వినియోగం, ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం, మనీ యాప్‌ల ద్వారా లోన్లు తీసుకుని తిరిగి చెల్లించకపోవడం, అలాగే మనీ యాప్ ఏజెంట్ల మితిమీరిన వేధింపులు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ మదన్ గోపాల్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు, అలాగే వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) కౌన్సిలర్లు విజయ్, వెంకటేష్, సౌమ్య, శ్రీకాంత్, దివ్య, మేరీ, కిరణ్, మొగ్గం సుమన్, మారపెల్లి సుధాకర్ పాల్గొన్నారు.

# వార్డు ప్రజల రుణం తీర్చుకుంటా...

### 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణచారి



అక్షర దర్బార్,పరకాల: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన బెజ్జంకి పూర్ణాచారి 361 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తనపై విశ్వాసం ఉంచి రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించిన 9వ వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎప్పుడూ తనకు అండగా నిలిచిన ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుని పని చేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. తన విజయం కోసం శ్రమించిన బీజేపీ నాయకులకు, వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

అక్షర దర్బార్, శాయంపేట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. శాయంపేట ఎస్ఐ జె. పరమేశ్వర్ తెలిపారు వివరాల ప్రకారం.. శాయంపేట గ్రామానికి చెందిన కొలగాని దేవేందర్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల కాజీపేటకు కిరాయికి వెళ్లి తిరిగి గోవిందాపూర్ గ్రామ శివారులోని బాలాజీ రోబో సాండ్ యార్డుకు వెళ్తుండగా మాందారిపేట గ్రామ శివారులో గుట్టల వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఆకస్మికంగా గమనించిన దేవేందర్, దానిని తప్పించేందుకు సడన్ బ్రేక్ వేయడంతో లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ దేవేందర్ ను స్థానికులు 108 ద్వారా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# ఇనుగుర్తి మండల డీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా యుగందర్, రమేష్

అక్షర దర్బార్, ఇనుగుర్తి : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఇనుగుర్తి మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నికల ప్రధాన అధికారి మండల రాజు, ఎన్నికల పరిశీలకులు మద్ది మాధవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా పి. యుగంధర్, ఉపాధ్యక్షులుగా రాజసులోచన, ప్రధాన కార్యదర్శిగా ఆడేపు రమేష్, కార్యదర్శులుగా ఎండి మహమూద్, సాయికుమార్, సాగర్, జిల్లా కౌన్సిలర్‌గా మాధవ్, కమిటీ సభ్యుడిగా పి. ఉత్తేజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు యుగంధర్, ఎన్నికల అధికారి మండల రాజు, పరిశీలకులు మద్ది మాధవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సి నివేదికను ప్రకటించి, వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని, అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేసి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ప్రజలది చైతన్యవంతమైన నిర్ణయం

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్ శాయంపేట : మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.ఇందుకుగాను శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు రంగులు చల్లుకొని, బాణసంచ కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిజాయితీతో కూడిన ప్రజాపాలన ముందు ప్రతిపక్ష పార్టీల కుట్రలు తేటతెల్లమయ్యాయి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను మరియు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాలన మెచ్చిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అహంకారం తగ్గించుకుని, మంచి సలహాలు ఇస్తూ అభివృద్ధికి కలిసి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారేపల్లి రవీందర్,చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చిందం రవి,నిమ్మల రమేష్, పోతు కృష్ణమూర్తి,మసికే కుమారస్వామి,తిరుపతి ఎడ్ల సుధాకర్, రఫీ, రాజకుమార్, శంకరాచారి, వీరన్న, మార్కండేయ, వరదరాజు, కట్టయ్య, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

అక్షర దర్బార్, నర్సంపేట : వరంగల్ జిల్లా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డు లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద రాష్ట్ర వ్యయ ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రవి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు





గెలుపొందిన చైర్మన్ అభ్యర్థి పెండెం శ్రీలక్ష్మి



బోణీ కొట్టిన బీజేపీ అభ్యర్థి రోజారాణి



గెలుపొందిన సీపీఎం పార్టీ అభ్యర్థి హనుమకొండ శ్రీధర్

# నర్సంపేటలో కాంగ్రెస్ జోరు

- బోల్తా కొట్టిన కారు
- మున్సిపల్ చైర్మన్ పీఠం హస్తగతం
- మొత్తం 30 స్థానాల్లో కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 06, బీజేపీ 01, సీపీఎం 01, ఇండి 01

అక్షరదర్బార్,నర్సంపేట : నర్సంపేటలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా నడిచింది . మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ వశం చేసుకొని మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్త గతం చేసుకుంది. నర్సంపేటలో మొత్తం 30 వార్డులు ఉండగా పోటీ చేసిన 30 వార్డులలో 21 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా 06 స్థానాలు టిఆర్ఎస్, 01 బిజెపి, 01 సిపిఎం, 01 ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. నర్సంపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, నర్సంపేట పట్టణ ప్రజలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద బాణసంచా పేల్చి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎలక్షన్లో నర్సంపేటలో మొత్తం మున్సిపాలిటీ స్థానాలు 30 స్థానాల్లో కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 06, బీజేపీ 01, సీపీఎం 01, ఇండిపెండెంట్ 01 గెలుచుకున్నారు

## బోణీ కొట్టిన బీజేపీ, పట్టు నిలుపుకున్న సీపీఎం

నర్సంపేట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బోణి కొట్టింది. 28 వార్డులో పోటీ చేసిన జూలూరి రోజారాణి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు రజినీభారతిపై 169 ఓట్ల మెజారిటీ గెలుపొందింది. బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్ రెడ్డి నిత్యం అభ్యర్థి గెలుపునకు పాటుపడి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా10వ వార్డులో పోటీ చేసిన సీపీఎం అభ్యర్థి హనుమకొండ శ్రీధర్ సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. దీంతో నర్సంపేటలో సీపీఎం పార్టీ పట్టు నిలుపుకుంది. కాగా 8వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి దొంగల రజిత సురేష్ సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు.

### వార్డుల వారీగా ఫలితాల వివరాలు

1. కొత్తకొండ మేఘన (కాంగ్రెస్)
2. కొంపల్లి వీణ (కాంగ్రెస్)
3. ముత్తినేని వెంకన్న (కాంగ్రెస్)
4. బీరం భరత్ రెడ్డి (కాంగ్రెస్)
5. పొన్నాల మనిషా (కాంగ్రెస్)
6. పొన్నాల నరసింహారెడ్డి (కాంగ్రెస్)
7. గంధం నరేందర్ (కాంగ్రెస్)
8. దొంగల రజిత (ఇండిపెండెంట్)
9. కాట కీర్తిరెడ్డి (బీఆర్ఎస్)
10. హనుమకొండ శ్రీధర్ (సిపిఎం)
11. చీకటి స్వరూప (కాంగ్రెస్)
12. ఇస్లావత్ రామ గోపి (కాంగ్రెస్)
13. భూక్యా మత్రు రాథోడ్ (కాంగ్రెస్)
14. బూస శిరీష (బి ఆర్ ఎస్)
15. ఏపూరి శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్)
16. బానోతు నవీన్ నాయక్ (బి ఆర్ ఎస్)
17. ఆయూబ్ ఖాన్ (కాంగ్రెస్)
18. దొమ్మాటి రమ్య (బీఆర్ఎస్)
19. ఎలకంటి విజయ్ కుమార్ (కాంగ్రెస్)
20. శ్రీ రామోజీ రోజా రాణి (కాంగ్రెస్)
21. శివరాత్రి స్వామి (బీఆర్ఎస్)
22. బాణాల ప్రసన్న (కాంగ్రెస్)
23. వేల్పుల శ్రీలత (కాంగ్రెస్)
24. బత్తిని రాజేందర్ (కాంగ్రెస్)
25. పెండం శ్రీలక్ష్మి (కాంగ్రెస్)
26. మండల శ్రీదేవి (బిఆర్ఎస్)
27. ములకల వినోద (కాంగ్రెస్)
28. జూలూరి రోజా రాణి (బిజెపి)
29. వేముల సంధ్య గౌడ్ (కాంగ్రెస్)
30. మాదాసి రవి (కాంగ్రెస్)

# పరకాలలో హస్తం విజయకేతనం

- 13 స్థానాల్లో ఘన విజయం
- బీఆర్ఎస్ 6, బీజేపీ 3 స్థానాల్లో గెలుపు
- 17వ వార్డులో ఒకే ఓటుతో విజయకేతనం
- మాజీ చైర్మన్ కు ఎదురుదెబ్బ

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడగా కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 22 వార్డుల్లో 13 స్థానాలను కైవసం చేసుకుని ఆధిపత్యాన్ని చాటింది. బిఆర్ఎస్ 6 స్థానాలకు, బిజెపి 3 స్థానాలకు పరిమితమయ్యాయి. ఈనెల 16న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుండగా మున్సిపాలిటీపై కాంగ్రెస్ పట్టు సాధించింది. చైర్మన్‌గా పావుశెట్టి సునీల్ కుమార్ ఎన్నికయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఉత్కంఠ రేపిన 17వ వార్డు

పరకాల మున్సిపాలిటీ 17వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బొచ్చు సుభద్ర కేవలం ఒకే ఓటు తేడాతో బిఆర్ఎస్ అభ్యర్థి శనిగరపు రజనీపై విజయం సాధించడం విశేషంగా నిలిచింది. ఈ ఫలితం స్థానికంగా తీవ్ర ఉత్కంఠ రేపింది.

## మాజీ చైర్మన్ కు ఎదురుదెబ్బ

మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య 11వ వార్డులో ఓటమి పాలవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆయన ఓటమి బిజెపి పార్టీనీ నిరాశ కలిగించింది.

## బీఆర్ఎస్ అంచనాలకు భిన్నంగా ఫలితాలు

ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని భావించిన నాయకులకు ఫలితాలు నిరాశ కలిగించాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రతి వార్డులో చురుకైన ప్రచారం నిర్వహించడం విజయానికి దోహదపడింది.

## 20 మంది కొత్త ముఖాలు

మొత్తం 22 వార్డుల్లో 20 మంది నూతన అభ్యర్థులే గెలుపొందారు. 10వ వార్డు నుంచి పసుల లావణ్య, 9వ వార్డు నుంచి బెజ్జంకి పూర్ణాచారి మాత్రమే తిరిగి విజయం సాధించారు.

## మాజీలకు దక్కని అవకాశం

బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేక పోయారు. బిజెపి నుండి ఆర్పి జయంత్ లాల్, కొలనుపాక భద్రయ్య, మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య; కాంగ్రెస్ నుండి పంచగిరి జయమ్మ, మార్క ఉమాదేవి; బిఆర్ఎస్ నుండి ఆడప రాము, బండారి కవిత, పాలకుర్తి గోపి, బండి సారంగపాణి, శనిగరపు రజిని, కందుకూరి వేణుగోపాల మూర్తి స్వల్ప మెజార్టీలతో ఓటమి చవిచూశారు. పరకాల మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేచింది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.




### వార్డుల వారీగా ఫలితాలు

1. వెంకట స్వామి దుబాసి (బిఆర్ఎస్)
2.శ్యామల (బిఆర్ఎస్)
3.పోరండ్ల మౌనిక (కాంగ్రెస్)
4.ఏకు దివ్య (కాంగ్రెస్)
5.గొడుగు రజిత (బిఆర్ఎస్)
6.రాణి తుమ్మల (బిఆర్ఎస్)
7.సునీల్ కుమార్ పావుశెట్టి (కాంగ్రెస్)
8.నల్లెల కుమార్ (కాంగ్రెస్)
9. బెజ్జంకి పూర్ణచారి (బిజెపి)
10.లావణ్య పసుల (కాంగ్రెస్)
11.గుడెల్లి సధన్ కుమార్ (కాంగ్రెస్)
12.ఆకుల లావణ్య (బిజెపి)
13 . మాధవి లత (కాంగ్రెస్)
14 .పడిదల దీప్తి (బిఆర్ఎస్)
15.విజయ్ కుమార్ (బిజెపి)
16.బండి శ్రీదర్ (కాంగ్రెస్)
17.బొచ్చు సుభద్ర (కాంగ్రెస్)
18.రేగూరి కరుణ (బిఆర్ఎస్)
19.శ్రీనివాస్ కొయ్యడ (కాంగ్రెస్)
20.పాలకుర్తి శ్రీనివాస్ (కాంగ్రెస్)
21 .సూదమల్ల రమేష్ (కాంగ్రెస్)
22.అల్లే దశరథం (కాంగ్రెస్)

# కార్యదర్శుల కల సాకారం..

- అంతర్ జిల్లా డిప్యుటేషన్లకు గ్రీన్ సిగ్నల్!
- జీవో 317 బాధితులకు ఊరట..
- సొంత జిల్లాలకు 223 మంది కార్యదర్శులు
- మంత్రి సీతక్క చొరవతో వెలువడ్డ ఉత్తర్వులు

అక్షర దర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శుల ఏళ్లనాటి నిరీక్షణకు తెరపడింది. గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పద జీవో నంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయి, అల్లాడిపోతున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. వీరిని రెండేళ్ల పాటు అంతర్ జిల్లా డిప్యుటేషన్‌పై తమ సొంత జిల్లాలకు పంపించేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.శ్రీధర్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.

## మంత్రి సీతక్క చొరవతోనే..

ఈ సమస్య పరిష్కారంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ చూపారు. జీవో 317 వల్ల నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు జీవో 190ని అమలులోకి తెచ్చారు. గ్రామ స్థాయిలో పరిపాలనను గాడిలో పెట్టడంతో పాటు, సిబ్బంది మనోవేదనను అర్థం చేసుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు!

- మున్సిపల్ ఎన్నికల వేళ కేటీఆర్ మాస్టర్ ప్లాన్..
- పదవులు ఉంటాయా? ఊడుతాయా?

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల పర్వం ముగిసి.. ఇప్పుడు అసలైన 'పీఠం' లాంఛనాలు మొదలయ్యాయి. మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎంపికలో కీలక పాత్ర పోషించే 'ఎక్స్ అఫీషియో' ఓటు హక్కు ఇప్పుడు ఫిరాయింపు ఎమ్మెల్యేల పాలిట ఉచ్చుగా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ అయిన ఎమ్మెల్యేలకు గట్టి షాక్ ఇచ్చేలా గులాబీ అధిష్టానం పావులు కదుపుతోంది. సాంకేతికంగా వీరంతా ఇంకా బీఆర్ఎస్ పార్టీ సభ్యులేనని స్పీకర్ రికార్డుల్లో ఉండటంతో, వారిని ఇరకాటంలో పెట్టేలా కేటీఆర్ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.

## అగ్నిపరీక్షగా మేయర్ ఎన్నికలు

వచ్చే ఫిబ్రవరి 16న జరగబోయే మేయర్, ఛైర్మన్ల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకే ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు 'విప్' జారీ చేయనుంది. ఈ పరిణామం సదరు ఎమ్మెల్యేలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఒకవేళ బీఆర్ఎస్ విప్‌ను కాదని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేస్తే, పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వారిపై అనర్హత వేటు వేయడానికి బీఆర్ఎస్‌కు పక్కా ఆధారాలు దొరుకుతాయి. ఒకవేళ పదవిని కాపాడుకోవడానికి బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటు వేస్తే, ప్రస్తుతం వారు ఉన్న కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అవమానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. మొత్తానికి 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్న చందంగా వీరి పరిస్థితి తయారైంది.

## అనర్హత వేటు తప్పదా?

రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు మున్సిపల్ ఫలితాల కంటే, ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తుపైనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే సుప్రీంకోర్టు కూడా ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్‌కు గడువు విధించిన నేపథ్యంలో, బీఆర్ఎస్ వేస్తున్న ఈ ఎత్తుగడ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే ఎమ్మెల్యే పదవులు పోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ జోష్ మీద ఉన్నప్పటికీ, ఈ టెక్నికల్ ఇష్యూతో మేయర్ పీఠాల దక్కించుకోవడం అంత సులభం కాదని అర్థమవుతోంది.

# రేవూరి మాస్టర్ స్ట్రోక్



- చాపకింద నీరులా విస్తరించిన కాంగ్రెస్
- మొబైల్ ఫోన్ ఆయుధంగా..
- ప్రత్యర్థులకు చెక్ పెట్టడంలో చాణక్య నీతి
- ప్రతివార్డులో పర్యటిస్తూ ఓటర్ల మచ్చిక
- పరకాలలో అనూహ్య ఫలితాలపై రాజకీయ వర్గాల్లో చర్చ

అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ ఎన్నికల వ్యూహరచనలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రతి వార్డులో చురుకుగా పర్యటిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ఆయన, ప్రత్యర్థి పార్టీలకు చెక్ పెట్టడంలో కీలక పాత్ర పోషించినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో ముందుండి, అధికార పార్టీ గెలిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రచారాన్ని ముందుకు నడిపించారు. అభ్యర్థులతో కలిసి ప్రతి వార్డులో పర్యటిస్తూ లోటుపాట్లను సూచిస్తూ, ప్రజల మధ్య ఉండాలనే సందేశాన్ని ఇచ్చారు. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ 13 సీట్లు కైవసం చేసుకుని పురపాలకంపై ఆధిపత్యం సాధించింది.

## మొబైల్ ఫోన్ ఆయుధంగా..

ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మొబైల్ ఫోన్ ప్రధాన ఆయుధంగా మారిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి వార్డు ఇన్‌ఛార్జి, అభ్యర్థులతో నిరంతరం ఫోన్‌లో మాట్లాడుతూ పరిస్థితులను సమీక్షించారు. ఇంకా 100 ఓట్లు, 50 ఓట్లు, 20 ఓట్లు సాధించాలంటూ ప్రోత్సహిస్తూ, గెలుపు దిశగా సూచనలు ఇచ్చినట్లు సమాచారం.

## ఐక్యంగా నిలిపిన చాణక్యుడు

కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలున్నాయనే అభిప్రాయాన్ని తుడిచిపెట్టేందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృషి చేశారని చెబుతున్నారు. అభ్యర్థి ఎవరైనా గెలిపించుకోవడం అందరి బాధ్యతేననే భావనను బలపరిచారు. ప్రతి వార్డులో ప్రభావం ఉన్న నాయకులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగించి, పార్టీని ఏకతాటి పైకి తీసుకువచ్చినట్లు పేర్కొంటున్నాయి.

## ప్రత్యర్థుల బలహీనతలపై దిట్ట

ఇతర పార్టీల బలం, బలహీనతలను అంచనా వేసి వ్యూహాలు రచించడంలో ఎమ్మెల్యే దిట్టగా వ్యవహరించారని చెబుతున్నారు. గెలుపు సాధ్యం కాదని భావించిన కొన్ని వార్డుల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ఆయన వ్యూహాత్మక నైపుణ్యానికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# శ్రమకు దక్కిన ప్రతిఫలం

- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఎమ్మెల్యే గండ్ర
- భూపాలపల్లి ప్రజలకు ధన్యవాదాలు

అక్షరదర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని 30 వార్డుల ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మంజూరునగర్‌లోని తన క్యాంప్ కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అఖండ విజయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అలుపెరగని శ్రమకు దక్కిన ప్రతిఫలమని ఆయన కొనియాడారు. గత రెండేళ్లుగా సాగుతున్న ప్రజాపాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా పట్టం కట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## - పెరిగిన బాధ్యత

ఈ గెలుపు తమపై నమ్మకాన్ని పెంచడమే కాకుండా, బాధ్యతను కూడా రెట్టింపు చేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, భూపాలపల్లిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా నిలబెడతానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కవిత వ్యూహానికి 'సింహం' చెక్..

- గెలిచిన గంటల్లోనే ప్లేట్ ఫిరాయింపు!
- మా గెలుపు మాదే.. ఆమెకు క్రెడిట్ లేదు
- ఏఐఎఫ్ బీ నేత శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు



అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) అభ్యర్థులు సృష్టించిన ప్రభంజనం ఇప్పుడు పెను సంచలనానికి దారితీసింది. ఇక్కడ మొత్తం 10 వార్డులకు గాను 8 వార్డుల్లో 'సింహం' గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేసి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. అయితే, ఈ గెలుపు ఎమ్మెల్సీ కవిత వ్యూహ చలవేనంటూ జరుగుతున్న ప్రచారానికి, గెలిచిన నేతలే ఒక్కసారిగా బ్రేకులు వేయడం గమనార్హం.

## మా ప్రచారానికి ఆమె రాలేదు!

మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన అనంతరం ఏఐఎఫ్‌బీ నేత వడ్డేపల్లి శ్రీనివాస్ ఒక ప్రముఖ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ బాంబు పేల్చారు. తమ విజయానికి కవితకు ఎలాంటి సంబంధం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఎన్నికల ముందు బీ–ఫాం తీసుకోవడానికి వెళ్ళినప్పుడు కవిత తమకు కండువాలు కప్పారే తప్ప, ఆమె తమ తరపున ప్రచారానికి ఎప్పుడూ రాలేదని వెల్లడించారు. కనీసం తాము కూడా ప్రచారంలో ఆమె కండువాలు ధరించలేదని, ఆ రోజు తర్వాత మళ్ళీ కవితతో తాము మాట్లాడలేదని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

## ఒక్క వ్యాఖ్యతో షాక్ తిన్న 'జాగృతి' శ్రేణులు

వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత మద్దతుదారులే గెలుచుకున్నారని భావించి జాగృతి శ్రేణులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నా యి. అయితే గెలిచిన గంటల్లోనే సదరు నేత నుంచి వచ్చిన ఈ ఘాటు ప్రతిస్పందన కవితకు పెద్ద షాక్ అనే చెప్పాలి. గెలుపును తన ఖాతాలో వేసుకునే లోపే, గెలిచిన వా రు తమకు సంబంధం లేదని తేల్చి చెప్పడం కవిత రాజకీయ వ్యూహాలపై చర్చకు దా రితీస్తోంది. ఈ పరిణామం కవిత వర్గంలో గెలుపు ఆనందాన్ని గంటల్లోనే ఆవిరి చేసింది.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915